తెలుగు దినపత్రిక
ప్రభాత jayabheridaily.com
# జయభేరి
05-06-2024
బుధవారం
మల్కాజిగిరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
సంపుటి : 01 | సంచిక : 285 | పేజీలు : 8 | వెల : 4

జయభేరి దినపత్రిక జయభేరి చానల్లో నికార్సైన జర్నలిస్టులుగా నిలబడాలను కుంటున్నారా..
ఆసక్తి కలిగిన యువతీ యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
jayabherinews@gmail.com
jayabheridaily.com
+91 9391 544 889

# కూటమిదే పీఠం!




**ఏపీలో వార్ వన్ సైడ్. టిడిపి కూటమికి ఏకపక్ష విజయం దక్కింది. ఏకంగా క్లీన్ స్వీప్ దిశగా ముందుకు సాగుతోంది. తెలుగుదేశం పార్టీకి సాలిడ్ విజయం దక్కగా.. జనసేన పోటీచేసిన అన్ని స్థానాల్లో విజయం దిశగా ముందుకెళ్తోంది. అటు బిజెపి సైతం మెరుగైన స్థానాలను దక్కించుకోనుంది. ఇదే ట్రెండ్ కొనసాగితే.. దాదాపు 160 స్థానాల వరకు టిడిపి గెలుచుకునే ఛాన్స్ కనిపిస్తోంది.తెలుగుదేశం పార్టీ ఒంటరిగా మ్యాజిక్ ఫిగర్ దాటేసింది. దాదాపు 130 వరకు ఆధిక్యంలో కొనసాగుతోంది. వాస్తవానికి ఈ స్థాయిలో ఫలితాలు వస్తాయని తెలుగుదేశం పార్టీ సైతం ఊహించలేదు.**

**జయభేరి, విజయవాడ, జూన్ 4:**

2019 ఎన్నికల్లో సైతం 102 స్థానాలతోనే టిడిపి సరిపెట్టుకుంది. అటువంటిది టిడిపికి సాలిడ్ విజయం దక్కడంతో టిడిపి శ్రేణుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. గత ఐదేళ్లుగా టిడిపి శ్రేణులు ఎంతగానో ఇబ్బంది పడ్డాయి. బలపడేందుకు చంద్రబాబు చేయని ప్రయత్నం అంటూ లేదు. జనసేనతో కూటమి కట్టిన ఆయన అతి కష్టం మీద బిజెపి స్నేహాన్ని అందుకోగలిగారు. మూడు పార్టీల మధ్య సమన్వయం, సీట్ల సర్దుబాటు, ఓట్ల బదలాయింపు సక్రమంగా జరగడంతో కూటమి లక్ష్యానికి మించి సీట్లు దక్కించుకుంది.ఏపీలో టిడిపి కూటమి విజయం వెనుక జనసేన కీరోల్ ప్లే చేసింది. కూటమి కట్టడంలో పవన్ పాత్ర అభినందనీయం. ఎన్నెన్నో అడ్డంకులు సృష్టించారు. పొత్తుపై విషప్రచారం చేశారు. మూడు పార్టీలు కలవకూడదని ఎన్నెన్నో ప్రయత్నాలు చేశారు. కానీ వాటిని సాధ్యం చేశారు పవన్ కళ్యాణ్. సీట్ల సర్దుబాటు నుంచిఓట్ల బదలాయింపు వరకు.. ప్రతి అంశంలోనూ పవన్ కళ్యాణ్ యాక్టివ్ రోల్ ప్లే చేశారు. పొత్తులో భాగంగా 21 సీట్లను తీసుకున్న పవన్ ను ఎన్నెన్నో ప్రశ్నలు వేశారు.తాను బలంగా ఉన్న చోట మాత్రమే టికెట్లు తీసుకుంటానని చెప్పిన పవన్ అందుకు అనుగుణంగా.. సీట్లు సొంతం చేసుకోవడం విశేషం.అయితే ఎన్నడూ లేని విధంగా ఏపీలో భారతీయ జనతా పార్టీ సైతం బలపడింది. గత ఎన్నికల్లో ఒక్క శాతం ఓటింగ్ కూడా సాధించలేదు. అటువంటిది ఈసారి ఏకంగా నాలుగు శాతం వరకు ఓట్లు సాధించింది ఆ పార్టీ. సీట్ల పరంగా గణనీయంగా మెరుగుపడింది. అసెంబ్లీ సీట్లతో పాటు ఎంపీ సీట్లను సైతం గెలుచుకుంది. పొత్తులో భాగంగా ఆ పార్టీ తీసుకున్నది కేవలం 10 అసెంబ్లీ సీట్లు. ఆరు పార్లమెంట్ స్థానాలు. కానీ మెరుగైన స్థానాలను దక్కించుకోవడంతో వైసీపీ శ్రేణుల్లో జోష్ కనిపిస్తోంది. గ్లాసు గలగల లాడుతుండగా.. సైకిల్ కిలకిలలాడుతోంది. కమలం అయితే వికసించి.. తెగ ఆకట్టుకుంటుంది. ఫ్యాన్ మాత్రం రెక్కలు వీడి.. తిరిగేందుకు కూడా సతమతం అవుతోంది.



# సీఎం రేవంత్‌రెడ్డికి మాత్రం నిరాశ

- పాలమూరులో గెలుపు కోసం సర్వశక్తులు
- గెలుపు అంచుల వరకు వచ్చి బోల్తా... మల్కాజ్‌గిరిలో మూడోస్థానానికే పరిమితం
- నల్లగొండ, భువనగిరి సిట్టింగ్ స్థానాల్లో మళ్లీ కాంగ్రెస్‌దే గెలుపు

**జయభేరి, హైదరాబాద్:**

లోక్‌సభ ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి మిశ్రమ ఫలితాలనిచ్చి నా, వ్యక్తిగతంగా సీఎం రేవంత్‌రెడ్డికి మాత్రం నిరాశను మిగిల్చాయి. సీఎం హోదాలో ఉన్న రేవంత్ సొంత లోక్‌సభ

...మిగతాది 2 లో



# తెలంగాణలో ఫలిస్తున్న 'బీజేపీ' వ్యూహం



- తెలంగాణలో ఫలిస్తున్న 'బీజేపీ' వ్యూహం

పార్లమెంట్ ఎన్నికల్లో సరికొత్త చరిత్ర తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల ఫలితాలపై తుది అంచనాలు వచ్చేస్తున్నాయి. ఏ పార్టీ ఎన్ని స్థానాల్లో పాగా వేసిందో ఇక్కడ చూడండి...
తెలంగాణలోని పార్లమెంట్ స్థానాల్లో ఇప్పుడిప్పుడే క్లారిటీ వస్తోంది. మే 13వ తేదీన రాష్ట్రంలో ఉన్న 17 పార్లమెంట్ స్థానాలకు పోలింగ్ జరిగిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన ఓట్ల లెక్కింపు ఇవాళ చేపట్టారు. 17 స్థానాలకు గాను... 8 స్థానాల్లో కాంగ్రెస్ పాగా వేయనుంది. ఇక మరో 8 స్థానాల్లో బీజేపీ ఖాతాలోకి వెళ్లనున్నాయి. మహబూబ్ నగర్ నియోజకవర్గంలో టగ్ ఆఫ్ వార్ నడుస్తోంది. ప్రతి రౌండ్ కు సమీకరణాలు మారుతున్నాయి. ఇక్కడ

...మిగతాది 2 లో



# చంద్రబాబు, పవన్ కల్యాణ్ కి కేటీఆర్ అభినందనలు

**జయభేరి, హైదరాబాద్**

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ కు తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత కేటీఆర్ అభినందనలు తెలిపారు. 'ఎన్నికల్లో భారీ విజయం సాధించిన మీరు ఏపీ ప్రజల సేవలో విజయవంతం కావాలని కోరుకుంటున్నా' అని ఆయన ట్వీట్ చేశారు.



# కంటోన్మెంట్ హస్తగతం..

- కాంగ్రెస్ నుంచి శ్రీగణేశ్ గెలుపు

**జయభేరి, సికింద్రాబాద్, జూన్ 4 :**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ సెగ్మెంట్ కాంగ్రెస్ హస్తగతమైంది. ఈ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీగణేశ్ ఘనవిజయం సాధించారు. ఆయన తన సమీప ప్రత్యర్థి, బీజేపీ నేత వంశీచంద్ తిలక్‌పై 13,206 ఓట్ల మెజారిటీని సాధించా రు. ఈ విజయంతో కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్‌లో అడుగుపెట్టినట్లయింది. గత ఏడాది నవంబరు 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధి లోని 24 నియోజకవర్గాల్లో 16 స్థానాలను బీఆర్ఎస్ చేజిక్కించుకుంది. మిగతా వాటిలో ఏడు మజ్లిస్, ఒకటి బీజేపీ ఖాతాలో చేరాయి. కాంగ్రెస్ మాత్రం ఇక్కడ ఖాతా తెరవలేకపోయింది. రాష్ట్ర పరిపాలనకు కేంద్ర బిందువైన హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు ప్రాతినిధ్యం కరువైంది. అయితే.. కాంగ్రెస్ సర్కారు ఏర్పడగానే బీఆర్ఎస్ ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ గూటికి చేరారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా ఉన్న లాస్య నందిత కారు

...మిగతాది 2 లో



# నోట్లో నాలుకులా వుంటా

**జయభేరి, మేడ్చల్:**

కీసర హోలిమేరి కాలేజీ వద్ద ఏర్పాటుచేసిన కౌంటింగ్ సెంటర్లో మీడియా పాయింట్ వద్ద ఈటల రాజేందర్ మాట్లాడారు. బీజేపీకి ఓటు వేసిన ప్రతిఒక్కరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్న. మీ విశ్వాసానికి తగ్గట్టు పని విధానం ఉంటుంది. మాకు రెండు కర్తవ్యాలు ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల కోసం కొట్లాడతాం. మోదీ గారి ప్రభుత్వం నుండి రాష్ట్రానికి నిధులు తెస్తాం. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతాం. 17 సీట్లలో 8 సీట్లు గెలిచి ఆధిపత్యం కొనసాగిస్తున్నాం. ఇది ప్రజల అశేర్వాదం. దేశంలో 300 సీట్ల పైగా సీట్లతో దేశంలో మూడోసారి మోదీగారు అధికారంలోకి రాబోతున్నారు. స్వేచ్ఛ స్వతంతం ప్రగతి ఆత్మగౌరవం కోసం బీజేపీకి ఓటు వేశారు. మోదీ ఈ పదేళ్లలో పేదవారికి డబ్బున్న వారికి ఉన్న అంతరాలు తగ్గించారు. యువతకి ఉద్యోగ అవకాశాలు కలిపించారు. మౌలిక వసతులు ఏర్పాటు చేసారు. భారత ఆత్మగౌరవం పెంచారు. మోదీ హయాంలో బాంబుల మోతలు లేవు. నేను మల్కాజగిరి స్థానికుణ్ణి. నామీద విశ్వాసం ఉంచి గెలిపించారు. ఏ రౌండ్ లో మేజారిటీ తగ్గకుండా ఓట్లు వేశారు. కంటోన్మెంట్ రోడ్స్, చెరువుల పునరుద్ధరణ, యువతకు

...మిగతాది 2 లో

# గాయపడిన రాష్ట్రాన్ని గాడిన పెట్టండి

**జయభేరి, చిరంజీవి:**

చరిత్రలో అరుదైన విజయాన్ని అందుకున్న టిడిపి చీఫ్ చంద్రబాబుకు మెగాస్టార్ చిరంజీవి అభినందనలు తెలిపారు. 'ఈ మహత్తర విజయం రాష్ట్రానికి గత రాజకీయ వైభవం తిరిగి తెచ్చిన మీ దక్షతకు నిదర్శనం. దురంధరులైన మీరు, పవన్, ప్రధాని మోదీపై ప్రజలు కనపరచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటారని ఆశిస్తున్నా. రాజధాని లేని, గాయపడిన రాష్ట్రాన్ని తిరిగి గాడిన పెట్టి నంబర్ 1గా తీర్చిదిద్దుతారని ఆశిస్తున్నా' అని ట్వీట్ చేశారు.

▶▶ మొదటిపేజీ తరువాయి

## సీఎం రేవంత్‌రెడ్డికి మాత్రం నిరాశ

నియోజకవర్గమైన మహబూబ్‌నగర్‌లోనూ, సిట్టింగ్ స్థానమైన మల్కాజ్‌గిరి లోనూ కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలైంది. పాలమూరులో గెలుపు కోసం ఆయన సర్వశక్తులు ఒడ్డినా స్వల్ప తేడాతో పార్టీ అభ్యర్థి వంశీచందర్‌రెడ్డి ఓడిపోవడం, సిట్టింగ్ స్థానం మల్కాజ్‌గిరిలో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ఏకంగా దాదాపు 4లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొందడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమవుతోంది. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా చాలాసార్లు మహబూబ్‌నగర్‌కు వెళ్లిన రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... సొంత స్థానంలో తనను ఓడించి రాజకీయంగా బలహీనపర్చేందుకు కుట్రలు పన్నుతున్నారని వ్యాఖ్యానించారు. వంశీని గెలిపించేందుకు పలు హామీలనిస్తూ కొడంగల్‌నారాయణపేట ఎత్తిపోతల లాంటి పథకాలను ప్రకటించారు. అయినా ఫలితం లేకపోవడంతో రేవంత్ శిబిరం ఒకింత నైరాశ్యంలో మునిగిపోయింది. అయితే, ఈ స్థానం నుంచి గెలుపు కాంగ్రెస్, బీజేపీల మధ్య దోబూచులాడడం, బీజేపీ అభ్యర్థి డీకే. అరుణకు గట్టిపోటీ ఇస్తూ చాలా తక్కువ తేడాతో ఓడిపోవడం మాత్రం కొంత ఊరట కలిగించింది. ఇక, మల్కాజ్‌గిరిలో భారీ ఓటమి కూడా రేవంత్ శిబిరానికి మింగుడుపడని విషయమేనని రాజకీయ నిపుణులు చెబుతున్నారు. తాను ప్రాతినిధ్యం వహించిన స్థానంలో, తాను కోరి తెచ్చిన అభ్యర్థి దాదాపు 4లక్షల ఓట్ల తేడాతో ఓడిపోవడం కాంగ్రెస్ అధిష్టానం వద్ద రేవంత్ వ్యక్తిగత ఇమేజ్‌ను ఎంతోకొంత నష్టపరుస్తుందని భావిస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ సిట్టింగ్ స్థానాలైన నల్లగొండ, భువనగిరిల్లో మళ్లీ ఆ పార్టీ అభ్యర్థులు గెలుపొందారు. నల్లగొండలో 5.5లక్షలు, భువనగిరిలో 2.1లక్షల ఓట్ల మెజారిటీతో ప్రత్యర్థులను చిత్తు చేసిన కాంగ్రెస్ ఆ రెండు సిట్టింగ్ స్థానాలనూ నిలబెట్టుకోవడం గమనార్హం.

## తెలంగాణలో ఫలిస్తున్న 'బీజేపీ'

బీజేపీ అభ్యర్థి డీకే అరుణ, కాంగ్రెస్ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి మధ్య హోరాహోరీ పోటీ కొనసాగింది. ఇక ఎంఐఎం ఎప్పటి మాదిరిగానే తన సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకుంది. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో బీఆర్ఎస్ అడ్రస్ గల్లంతైపోయింది. కనీసం ఒక్కసీటు కూడా గెలిచే పరిస్థితి లేదు. ఆశలు పెట్టుకున్న స్థానాల్లోనూ బీజేపీ, బీఆర్ఎస్ మధ్య పోటీ నడిచింది. ఫలితంగా... గులాబీ పార్టీ పూర్తిగా చతికిలపడిపోయింది. ఈ ఫలితాల తర్వాత... పార్టీ పరిస్థితి మరింత పడిపోయే అవకాశం ఉందన్న విశ్లేషణలు అప్పుడే మొదలయ్యాయి. దాదాపు అన్ని స్థానాల్లోనూ మూడో స్థానానికే పరిమితమైపోయింది. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో నల్గొండ సెగ్మెంట్ లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రభంజనం సృష్టించారు. 5, 41,241 మెజార్టీ మార్క్ ను దాటారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయితే... ఓట్ల మెజార్టీ మరింత పెరిగే అవకాశం ఉంది. రఘువీర్ రెడ్డి జానారెడ్డి కుమారుడు. ఇయన సోదరుడు నాగార్జున సాగర్ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఇక ఖమ్మంలో కాంగ్రెస్ అభ్యర్థి రామసాయం రఘురామిరెడ్డి విజయం సాధించారు. 4,56704 ఓట్ల తేడాతో విక్టరీ కొట్టారు. ఈ రెండు పార్లమెంట్ సెగ్మెంట్లలో కాంగ్రెస్ పార్టీకి 4 లక్షల మెజార్టీ దాటింది. మరోవైపు భువనగిరిలో కూడా చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయం సాధించారు. దాదాపు 204441 ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థిపై విక్టరీ కొట్టారు. పెద్దపల్లి, జహీరాబాద్, నాగర్ కర్నూల్, వరంగల్, మహబూబాబాద్ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు.

**బీజేపీ ఖాతాలోకి..!**

తెలంగాణలో బీజేపీ పార్టీ సత్తా చాటింది. 2019 ఎన్నికల్లో 4 స్థానాల్లో గెలిచి చరిత్ర సృష్టించిన బీజేపీ... ఈసారి మరింత బలం పుంజుకుంది. ఏకంగా 8 స్థానాల్లో పాగా వేసేసింది. మహబూబ్ నగర్ లో చివరి నిమిషంలో 5 వేల మెజార్టీతో డీకే అరుణ గెలిచారు. ఈ స్థాయిలో తెలంగాణలో బీజేపీ సీట్లు గెలవటం ఇదే తొలిసారి. ఇక మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లోనూ 8 స్థానాలను కైవసం చేసుకుంది. 2014లో జరిగిన ఎన్నికల్లో తెలంగాణ ప్రాంతంలో బీజేపీ కేవలం ఒక్క సీటు మాత్రమే గెలిచింది. ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్, మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్, చేవెళ్లే, మహబూబ్ నగర్.

## కంటోన్మెంట్ హస్తగతం..

ప్రమాదంలో మృతిచెందడంతో ఇక్కడ ఉప ఎన్నికల అనివార్యమైంది. ఇప్పుడు కంటోన్మెంట్ స్థానం కాంగ్రెస్ ఖాతాలోకి రావడంతో.. కాంగ్రెస్ బలం రెండుకు పెర్గగా.. గ్రేటర్ హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య 14కు పడిపోయింది.

**మూడో స్థానానికి బీఆర్ఎస్**

కంటోన్మెంట్ ఉప ఎన్నికలో సిటింగ్ బీఆర్ఎస్ ఏమాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. బీఆర్ఎస్ అభ్యర్థి, దివంగత ఎమ్మెల్యే లాస్యనందిత సోదరి, మాజీ ఎమ్మెల్యే సాయన్న కుమార్తె నివేదిత మూడోస్థానంలో నిలిచారు. గత ఎన్నికలో లాస్యనందిత 59,057 ఓట్లతో విజయం సాధించగా.. ఇప్పుడు నివేదితకు 34,462 ఓట్లు మాత్రమే వచ్చాయి. కాగా కౌంటింగ్ తర్వాత ఎమ్మెల్యేగా గెలిచినట్లు ధ్రువపత్రం అందుకున్న శ్రీగణేశ్.. ఆ తర్వాత సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## నోట్లో నాలుకులా వుంటా

ఉపాధి, పేదలకు ఇళ్ళు, ఇండస్ట్రియల్ కారిడార్, అన్ని నెరవేరుస్తా. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా. నోట్లో నాలుకలా ఉంటా. నాకు సహకరించిన అన్ని సంఘాలకి కృతజ్ఞతలు. కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలో ఉండి నాకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు. నాకు ఓటు వేస్తే సేఫ్ గార్డ్ ఉంటుంది అని, ప్రగతికి పునాది పడుతుంది అని ఓట్లు వేశారు. అందరికే ధన్యవాదాలు. అందరివాడిలా ఉంటా.. పొత్తుల సద్దిలా ఉంటా అని హామీ ఇస్తున్నా అని ఈటల అన్నారు. పది సంవత్సరాల తరువాత కూడా దేశ ప్రజలు మోడీ ని కోరుకుంటున్నారు అంటేనే వారిపట్ల ఉన్న అభిమానం అర్థం చేసుకోవచ్చు అని అన్నారు.




## తెలంగాణలో భారీగా పుంజుకున్న బీజేపీ

▶▶ 8 అసెంబ్లీ నుంచి 8 పార్లమెంట్ దాకా

**జయభేరి, హైదరాబాద్, జూన్ 4:**

తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో ఊహించని పరిణామం చోటు చేసుకుంది. కాంగ్రెస్, బీజేపీకి సమాన సీట్లు వచ్చేలా ప్రస్తుత ట్రెండ్స్ కనిపిస్తోంది. అయితే తెలంగాణలోని మొత్తం 17 పార్లమెంట్ స్థానాలకుగాను బీజేపీకు 8, కాంగ్రెస్ కు 8, ఎంఐఎంకు 1 సీటు రానున్నట్లు ఫలితాల సరళిని చూస్తే అర్థమవుతోంది. ఇక ఉద్యమ పార్టీగా చెప్పుకునే బీఆర్ఎస్ అయితే ఖాతా తెరవలేదు. మెదక్ పార్లమెంట్ స్థానంలో రెండవ స్థానానికి పరిమితం అయింది. ఇదిలా ఉంటే గత రెండు రోజుల క్రితం విడుదలైన ఎగ్జిట్ పోల్స్ లో బీజేపీకి అధికసీట్లు వస్తాయిని అంచనాలు విడుదల అయ్యాయి. కానీ వాటికి భిన్నంగా బీజేపీ, కాంగ్రెస్ కు చెరో 8 స్థానాలు వస్తున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ లో ఎంఐఎం నుంచి అసదుద్దీన్ ముందు వెనుకబడినప్పటికీ ప్రస్తుతం బీజేపీ అభ్యర్థి మాధవీలతను వెనుకకు నెట్టి ఆధిక్యంలో కొనసాగుతున్నారు.గతంలో కాంగ్రెస్ 12 నుంచి 14 స్థానాలు సాధిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. కానీ పరిస్థితి ఆ దిశగా కనిపించడంలేదు. బీజేపీ అయితే గతంలో 4 సీట్లు సాధించింది. ఈసారి 8 సాధించే దిశగా అడుగులు వేస్తోందని చెప్పాలి. అంటే గతంలో కంటే ఓటు షేర్ తో పాటు సీట్లను కూడా పెంచుకునే అవకాశం కనిపిస్తోంది. రెండు జాతీయ పార్టీలకు సమానంగా సీట్లు వచ్చేలా కనిపిస్తోంది. తెలంగాణలోనే కాకుండా దేశ వ్యాప్తంగా కూడా ఎన్డీయే కూటమికి ఇండి కూటమి గట్టి పోటీని ఇస్తోంది.

# ఎన్నికల ఫలితాలు ఆశ్చర్యానికి గురి చేశాయి

- ఊహించని విధంగా ఫలితాలు వస్తాయని అనుకోలేదు
- ఎవరిని ప్రశ్నించమని, ప్రజల తీర్పును శిరసా వహిస్తాం
- ప్రతిపక్షంలో తమకు కొత్తేమి కాదు
- రాజకీయ జీవితంలో ఎవరూ చూడని కష్టాలు అనుభవించాం
- కూటమి నేతలకు అభినందనలు..
- ఏపీలో ఓటమిపై సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు



**జయభేరి, అమరావతి జూన్ 4:**

ఏపీలో ఓటమిపై సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం వెలువడ్డ ఫలితాల అనంతరం తాడేపల్లిలోని నివాసంలో సాయంత్రం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ఫలితాలు ఆశ్చర్యానికి గురి చేశాయి. ఊహించని విధంగా ఫలితాలు వస్తాయని అనుకోలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అవ్వతాతలు, అక్కాచెల్లెమ్మలు, రైతన్నలు చూయించిన ఆప్యాయత, ప్రేమానురాగాలు ఫలితాల్లో ఏమయ్యాయో తెలియదని ఆవేదన వ్యక్తం చేశారు.చాలిచాలని పెన్షన్ ను పెంచి అవ్వ,తాతల ఇంటి వద్దకే వెళ్లి అందజేశాం. వారి ఆప్యాయత ఏమైందో తెలియదు. అక్క చెల్లెలకు అన్ని రకాలుగా అండగా ఉన్నాం. జీరో వడ్డి, ఆసరా, చేయూతను అందించాం, కోటి 5 లక్షల మంది అక్క చెల్లెళ్ల ప్రేమాభిమానులు ఏమయ్యాయో తెలియదని అన్నారు. పిల్లల చదువుల కోసం 12 లక్షల తల్లులు అకౌంట్లోకి డబ్బులు జమ చేశారు. 54 లక్షల మంది రైతన్నలకు పెట్టుబడి సహాయం ఇచ్చాం. వీరి ఆప్యాయతా ఏమైందో తెలియదని అన్నారు.కోట్లాది మందికి మంచి చేసినా ఎక్కడ పొరపాటు జరిగిందో ఊహించలేక పోతున్నామని జగన్ తెలిపారు. అందరికీ మంచి జరగాలని ఆరాటపడ్డాం. ప్రజల కోసం మేలు జరుగాలని తాపత్రయపడ్డాం. ఎప్పుడు చూడని విధంగా మార్పులు తీసుకువస్తూ పేదలకు అండగా పనిచేశాం. గొప్ప పనులు చేసినా తరువాత వారి అభిమానం, ఆప్యాయత ఏమైందో తెలియని వివరించారు. ఏం జరిగిందో దేవుడికి తెలుసు. ఓటమి నెపాన్ని ఎవరిని ప్రశ్నించమని, ప్రజల తీర్పును శిరసా వహిస్తామని పేర్కొన్నారు. పేదలకు అండగా ఉంటాం . పేదల పక్షాన అసెంబ్లీలో ప్రతిపక్షంగా గళం విప్పుతామని స్పష్టం చేశారు.

**కూటమి నేతలకు అభినందనలు..**

ఈ సందర్భంగా ఎన్నికల్లో విజయం సాధించిన చంద్రబాబు, పవన్‌కల్యాణ్, బీజేపీ నాయకులకు అభినందనలు తెలిపారు. ప్రతిపక్షంలో ఉండడం తమకు కొత్తేమి కాదని, రాజకీయ జీవితంలో ఎవరూ చూడని కష్టాలు అనుభవించాం. అంతకన్నా కష్టాలు ఇప్పుడు పెట్టినా కూడా సిద్ధంగా ఉన్నాం. సిద్ధంగా ఎదుర్కొంటామని ఆయన వెల్లడించారు.

# ఎంపి బండికి శుభాకాంక్షలు



**జయభేరి, కరీంనగర్:**

కరీంనగర్ డిసిసి కార్యాలయం లో మంత్రి పొన్నంప్రభాకర్ మీడియాతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్యేలు అది శ్రీనివాస్ కవ్వంపల్లి సత్యనారాయణ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు తదితరులు పాల్గొన్నారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా ఎగ్జిట్ పోల్స్ తలకిందులు చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమి ఫలితాల పై యావత్ కాంగ్రెస్ కార్యకర్తలంతా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాం.. కరీంనగర్ లోక్ సభ నుండి ప్రతి ఒక్కరం ఇండియా కూటమి నాయకత్వానికి ముఖ్యంగా మా నాయకుడు రాహుల్ గాంధీ, ఏఐసిసి అధ్యక్షులు ఖర్గే , సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, ఇండియా కూటమి సభ్యులకు హృదయ పూర్వక అభినందనలు తెలుపుతున్నాం. దేశ వ్యాప్తంగా ఉన్న చానెల్స్ అన్ని ఇండియా కూటమి కి సీట్లు రావని ఎగ్జిట్ పోల్స్ ఇచ్చాయి..! అందరి అంచనాలు తలకిందులు చేస్తూ బీజేపీ ముఖ్యమంత్రులను అరెస్టు చేసిన ఈడిలను ఉపయోగించుకొని మొత్తం ప్రతిపక్షాలను గొంతు నొక్కే ప్రయత్నంచేసి భయభ్రాంతులకు గురి చేసిన ప్రజాస్వామ్యం బతకాలని ఇండియా కూటమి సభ్యులను ఇంత పెద్ద ఎత్తున గెలిపించిన వారికి ప్రజాస్వామ్యం పట్ల వారికున్న ప్రేమ స్పష్టం అవుతోంది.

తెలంగాణ లో కూడా సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉపఎన్నికల్లో ఎమ్మెల్యే గా గణేష్ 10 వేల పైచిలుకు మెజారిటీ తో గెలవడం 5 నెలల రేవంత్ రెడ్డికి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రశంస గా భావిస్తున్నాం. గణేష్ గెలుపుకు హృదయపూర్వక శుభాకాంక్షలు.కరీంనగర్ లోక్ సభ లో రాజేందర్ రావు గెలుపు కోసం ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, నేతలు, మండల అధ్యక్షులు,బూత్ ఇంచార్జి లు, కార్యకర్తలు అభ్యర్థి గెలుపు కోసం కృషి చేసారు..

మూడు దఫాలుగా ముఖ్యమంత్రి పర్యటనకు హుజురాబాద్ కి ఒకసారి,సిరిసిల్ల సభ కి రాహుల్ గాంధీ నామినేషన్ ఉన్న కారణంగా ముఖ్యమంత్రి ఆలస్యంగా రావడం, వర్షం వల్ల సభ రద్దయింది. రాహుల్ గాంధీ ఇతర కార్యక్రమాల వల్ల రాకపోయినా కార్యకర్తల కృషితో రాజేందర్ రావు 3 లక్షల 54 వేల పై చిలుకు ఓట్లు రావడం కార్యకర్తల కృషి. గతంలో ఎంపిగా చేసిన ఆయన లక్ష ఓట్లు కోల్పోయి మూడవ స్థానానికి పరిమితం అయ్యారు.బీజేపీ గెలిచిన అభ్యర్థి మతపరమైన విద్వేషాలు మాని ప్రజా సమస్యల పై దృష్టి సారించాలి.

నరేంద్ర మోడీ ప్రభావం తమిళనాడులో పని చేయలేదు. పనిచేసిన దగ్గర ఇలాంటి మెజారిటీ వచ్చింది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గెలిచిన ఎంపి మతపరమైన అంశాలకు, విద్వేషాలను కరీంనగర్ పరిమితం కావద్దని అభివృద్ధి పరిమితం కావాలని గెలిచిన ఎంపి కి మా అందరి తరుపున్న శుభాకాంక్షలు చెబుతున్న.. ఉమ్మడి జిల్లాలో 8 మంది ఎమ్మెల్యేలుగా గెలిచాం, కరీంనగర్ లోక్ సభ నుండి నలుగురు ఎమ్మెల్యేలం గెలిచాం. రాబోయే కాలంలో ఈ లోక్ సభ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టంతో కాంగ్రెస్ కంచుకోటగా చేసుకుంటాం. కాంగ్రెస్ కార్యకర్తలు అధర్య పడవద్దు, కాంగ్రెస్ పార్టీ నైతిక గెలుపు,కాంగ్రెస్ పార్టీ లేదని చెప్పిన ముగ్గురు ఎమ్మెల్యేలు, ఇద్దరూ మాజీ మంత్రులు దగ్గర కూడా వారికి మెజారిటీ రాని పరిస్థితి.బిఆర్ఎస్ ఓట్లు అడగని పరిస్థితి.మీ అందరి కష్టం తో 3 లక్షల 54 వేల ఓట్లు సాధించాం,భవిష్యత్ లో మండలాలు, మున్సిపాలిటీ లు, వార్డు మెంబర్లు కూడా కాంగ్రెస్ గెలుచుకుంటుందని అన్నారు.

# ఎన్నికల్లో సినీగ్లామర్

**జయభేరి, న్యూఢిల్లీ, జూన్ 4:**

లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతుండగా, దేశవ్యాప్తంగా వివిధ నియోజకవర్గాల నుండి చాలా మంది ప్రముఖ సినీ అభ్యర్థులు ముందంజలో ఉన్నారు. బీజేపీకి చెందిన కంగనా రనౌత్, సురేష్ గోపి విజయానికి చేరువలో ఉన్నారు. ప్రస్తుతం వారు తమ ప్రత్యర్థుల కంటే 74,000 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. మధుర బీజేపీ అభ్యర్థి హేమ మాలిని 1,89,000 ఓట్లకు పైగా ఆధిక్యంలో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో "పవర్ స్టార్" పవన్ కళ్యాణ్ 38,000 ఓట్లకు పైగా ఆధిక్యంలో ఉన్నారు.హిమాచల్ ప్రదేశ్‌లోని మండి నుంచి బీజేపీ అభ్యర్థి కంగనా రనౌత్ పోటీ చేయగా , ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో నటుడు అరుణ్ గోవిల్ , కేరళలోని త్రిసూర్‌లో సురేష్ గోపి కాషాయ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. మరోవైపు పశ్చిమ బెంగాల్‌లోని అసన్‌సోల్‌లో శతృఘ్న సిన్హాను టీఎంసీ బరిలోకి దింపింది . ఇతర ప్రముఖ సెలబ్రిటీ అభ్యర్థులు రాధికా శరత్‌కుమార్ (బిజెపి), విరుదునగర్ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. లాకెట్ ఛటర్జీ (బిజెపి, హుగ్లీ), మనోజ్ తివారీ (బిజెపి, ఈశాన్య ఢిల్లీ), రవి కిషన్ (బిజెపి, గోరఖ్‌పూర్), పవన్ సింగ్ (స్వతంత్ర, కరకట్), పవన్ కళ్యాణ్ (జనసేన, పిఠాపురం ) , ముఖేష్ (CPIM, కొల్లాం), G కృష్ణ కుమార్ (బీజేపీ, కొల్లం) పోటీ చేశారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల ఫలితాలు 2024 ఈరోజు వెల్లడవుతుండగా, తెలుగు తారలు జనసేన పార్టీ (జేఎస్పీ) అధినేత పవన్ కళ్యాణ్, టీడీపీ అభ్యర్థి నందమూరి బాలకృష్ణ పోటీ చేసిన పిఠాపురం, హిందూపూర్ నియోజకవర్గాల్లో అధిక్యంలో దూసుకుపోతున్నారు.ఇక ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ అధికారంలోకి వస్తుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేసినప్పటికీ, ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇన్‌క్లూజివ్ అలయన్స్ సగం సీట్లు సాధించి తన మార్కు చాటుకుంటోంది. జూన్ 1న చివరి దశతో ఏడు దశల్లో నిర్వహించిన లోక్‌సభ ఎన్నికల 2024 ఓట్ల లెక్కింపు ఈరోజు ఉదయం 8 గంటలకు ప్రారంభమైంది. మధ్యాహ్నానికి ట్రెండ్‌లు కనిపించడం ప్రారంభిస్తే, మధ్యాహ్నానికి మాత్రమే స్పష్టమైన చిత్రం అందుబాటులో ఉంటుంది. తుది ఫలితం మంగళవారం అర్ధరాత్రి లేదా బుధవారం ఉదయం ఎన్నికల సంఘం ద్వారా ప్రకటించడం జరుగుతంది.



# సచివాలయ ప్రవేశ ద్వారాల మార్పు..!

▸ తొమ్మిదో ఫ్లోర్‌లోకి సీఎం కార్యాలయం..

**జయభేరి, హైదరాబాద్:**



రూటు మార్చిన సీఎం ఇకపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివా లయంలోకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెళ్లే ద్వారాలు మారాయి. పశ్చిమ ద్వారం నుంచి సీఎం కాన్వాయి ఎంట్రీ ఇవ్వనున్నది. తూర్పు ద్వారం నుంచి ఆ కాన్వాయి బయటకు వెళ్లనున్నది. అదే సమయంలో ప్రస్తుతం సచివాలయం ఆరో అంతస్తులో ఉన్న సీఎం కార్యాలయాన్ని తొమ్మిదో ఫ్లోర్‌కు మార్చాలనే నిర్ణయం అధికారికంగా జరిగింది. దానికి తగ్గట్టుగానే తొమ్మిదో అంతస్తులో పనులు చక చకా జరుగుతున్నాయి. వాస్తు కోసం మార్పులు చేర్పులు చేయాలన్న సీఎం సూచనలతోనే ఈ మార్పు జరిగినట్టు చర్చ కొనసాగు తున్నది. టీపీసీసీ బాధ్యతలు చేపట్ట గానే సీఎం రేవంత్‌రెడ్డి వాస్తుకు తగ్గట్టుగా గాంధీ భవన్‌లో మార్పులు చేసిన సంగతి తెలిసిందే. ఈ మార్పులు, చేర్పులపై ప్రతిపక్షాలు భగ్గుమంటున్నాయి. అత్యాధునిక సౌకర్యాలతో కట్టిన నూతన భవనంలో మార్పులు చేయాల్సిన అవసరమేంటి.? అనే విమ ర్శలు ఇప్పుడు వెల్లువెత్తు తున్నాయి.

## నాడు కేసీఆర్, నేడు రేవంత్

కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే మన రాష్ట్ర పేరును సూచించే పొడి అక్షరాలైన టీఎస్‌ను టీజీగా మార్చిన సంగతి తెలిసిందే. వివాదాల నడుమ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జయజయహే తెలంగాణ గేయాన్ని రాష్ట్ర గీతంగా ఆమోదించిన విషయం విదితమే. ఇప్పుడు రాష్ట్ర చిహ్నం, తెలంగాణ తల్లి మార్పు దిశగా అడుగులు వేస్తున్నది. రాజముద్ర చిహ్నం మార్పుపై పెద్ద రాద్ధాంతమే నడుస్తున్నది. దీంతో సీఎం వెనక్కి తగ్గారు. మేధావులు, తెలంగాణ ఉద్యమకారులు, ప్రజల అభిప్రాయాలను పరిగ ణనలోకి తీసుకున్న తర్వాతనే ఫైనల్ చేయాలనే నిర్ణయానికి వచ్చారు. దీంతో రాజముద్ర మార్పునకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. సీఎం చేస్తున్న ఈ మార్పుల ను ప్రజలు స్వీకరిస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు చేసిన మార్పులను గుర్తు చేసుకుంటున్నారు. సీఎం ఎవరైనా సరే ఇలా వాస్తు మార్పులు, చేర్పులు మామూలే అన్నట్టు చర్చించుకుంటున్నారు. బీఆర్ఎస్ ఓటమి చవి చూసిన తర్వాత కూడా తెలంగాణ భవన్‌కు కేసీఆర్ మార్పులు చేసిన విషయం తెలిసిందే. మొత్తమ్మీద చూస్తే రాష్ట్ర రాజకీయాల్లో వాస్తు మార్పులు పెద్ద దుమారాన్నే లేపుతు న్నాయి.



# ఎలాంటి అవసరం ఉన్నా అండగా ఉంటా..

**జయభేరి, ఉప్పల్ :**

మలక్పేట్ కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు చెప్పాలా లతా రెడ్డిని మంగళవారం పరామర్శించిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మా రెడ్డి. లతారెడ్డి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇచ్చి ఆరోగ్యపరంగా గాని ఆర్థికపరంగా గాని పిల్లల చదువు విషయంలో గానీ ఎలాంటి అవసరం ఉన్నా అండగా ఉంటానని వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు పాయసం గోపాల్, అలెగ్జాండర్, సిహెచ్ రాములు, ఎక్కటి పద్మ మొదలగువారు పాల్గొన్నారు,



# బీజేపీ శ్రేణుల విజయోత్సవ సంబరాలు



**జయభేరి, మేడ్చల్ :**

ప్రధాని నరేంద్రమోదీ దేశంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల వల్లే దేశంలో మూడవసారి ఎన్.డి.ఎ కూటమి అధికారంలోకి రావడానికి కారణం అని మేడ్చల్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి లోకసభ ఎన్నికల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ఘన విజయం సాధించడంతో మంగళవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట టపాసులు పేల్చి, స్వీట్లు పంచుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా అమరం మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ ప్రజలు అభివృద్ధిని కోరుకున్నారని అందుకే నరేంద్రమోదీ నాయకత్వానికి హ్యాట్రిక్ విజయాన్ని అందించారని పేర్కొన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ కి మద్దతుగా ఓటు వేసిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. దేశంలోని అన్ని ప్రతిపక్ష పార్టీలు ఏకమై బీజేపీ ప్రభుత్వం పై ఎన్ని అబద్ధపు ఆరోపణలు చేసిన ప్రజలు వారికి ఓటు రూపంలో బుద్ధిచెప్పారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్, అమరం సరస్వతి, మున్సిపల్ అధ్యక్షుడు ఉషిగారి శ్రీనివాస్, నాయకులు రవీందర్ గౌడ్, మలిగే అశోక్, కిషన్, హనుమంతు, కృష్ణా, బండారి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డికి స్వాగతం పలికిన కౌన్సిలర్ తడుం గణేష్



**జయభేరి, మేడ్చల్:**

మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో కౌన్సిలర్ తుడుం గణేష్ ఘన స్వాగతం పలికారు. అమెరికా పర్యటనలో భాగంగా వాషింగ్టన్ లోని సియాటెల్ లో జరుగుతున్న తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ మెగా కన్వెన్షన్ వేడుకల్లో ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని తిరిగి స్వదేశంలో లోని మల్లారెడ్డి ఇంటికి తిరిగి వచ్చారు. స్వదేశానికి తిరిగి వస్తున్న మల్లారెడ్డి కి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో మేడ్చల్ మున్సిపాలిటీ 4వ వార్డు కౌన్సిలర్ తుడుం గణేష్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు సందీప్ గౌడ్ లు పుష్ప గుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు.

# అంబరాన్ని అంటిన సంబరాలు

▸ బిజెపి గెలుపు ప్రగతికి నాంది - బిజెపి నేతలు

**జయభేరి, జూన్ 4:**

మల్కాజ్ గిరి పార్లమెంట్ నుండి బరిలో నిలిచిన బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ అఖండ విజయం సాధించడంతో మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలం లక్ష్మపూర్ గ్రామంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు సంబరాలు చేసుకున్నారు. బాణసంచా పేల్చి స్వీట్లు పంచిపెట్టుకుని అభినందనలు తెలుపుకున్నారు. దేశ వ్యాప్తంగా నరేంద్ర మోడీ గాలి వీస్తుందని ఈ సందర్భంగా నేతలు స్పష్టం చేశారు. బిజెపి తోనే అభివృద్ధి సాధ్యమని అందుకే ప్రజలు కమలం పార్టీకి జై కొట్టారని వెల్లడించారు. బిజెపి గెలుపు ప్రగతికి నాంది అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీజేపీ అధ్యక్షుడు శ్రీధర్ , ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు డప్పు రతన్, మహిళా మోర్చా అధ్యక్షురాలు విజయలక్ష్మి , ఎస్టి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ నాయక్, గ్రామ బూత్ అధ్యక్షులు కిరణ్ యాదవ్, మూడు చింతలపల్లి మండల కోశాధికారి నాగరాజు, సుజిత్ పాల్, అరుణ్, రాకేష్ , మురళి, తదితరులు పాల్గొన్నారు.





# పవన్ కళ్యాణ్ కు శుభాకాంక్షలు

**జయభేరి, మేడ్చల్ :**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో సినీ నటుడు పవన్ కళ్యాణ్ పిఠాపురం ఎమ్మెల్యే గా అత్యధిక మెజార్టీతో గెలవడం అభిమానులకు చాలా సంతోషంగా ఉందని పవన్ కళ్యాణ్ అభిమాని కుండ భానుచందర్ అన్నారు. పేద ప్రజలకు ఏదో మంచి చేయాలన్న తపనతో రాజకీయాల్లోకి వచ్చిన పవన్ కళ్యాణ్ కు భారీ మెజార్టీ ఇచ్చిన పిఠాపురం ప్రజలందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు భానుచందర్ తెలిపారు. పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధికి పవన్ కళ్యాణ్ తప్పకుండా కృషి చేస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు.

# వెంకటంపేటలో టీడీపీ గెలుపొందడంతో సంబరాలు



**జయభేరి, చింతపల్లి :**

వెంకటం పేట (తీదేడు) గ్రామంలో ఆంధ్రాలో తెలుగుదేశం ప్రభుత్వం (కూటమి) అఖండ విజయం సాధించినందుకు బాణసంచా కాల్చి స్వీట్స్ పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర వాణిజ్య విభాగం రాష్ట్ర వాణిజ్య శాఖ కార్యదర్శి జూలూరు శ్రీధర్ సిమర్ల కృష్ణ యాదవ్ సొనగంటి కృష్ణమాచారి వీరమల్ల సత్తయ్య వలమోని వెంకటయ్య చంద్రయ్య శ్రీనివాస్ రెడ్డి క్రికెట్ మల్లయ్య దాసరి వెంకటయ్య టి శ్రీను పంగ సత్తయ్య దుర్గయ్య సిమర్ల శంకర్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దద్దరిల్లిన కూకట్పల్లి

**జయభేరి, రంగారెడ్డి:**

జై చంద్రబాబు జై తెలుగుదేశం నినాదాలతో కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్ హోరెత్తింది ఆంధ్రప్రదేశ్ లో టిడిపి జనసేన బిజెపి కూటమి విజయదుందుభి మోగించడంతో తెలంగాణలో తెలుగుదేశం శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నాయి. మినీ ఆంధ్రప్రదేశ్ గా భావించే కుకట్పల్లి హౌసింగ్ బోర్డులో ఒక్కసారిగా సంబరాలు మిన్నంటాయి వీరికి జనసేన శ్రేణులు జత కలిసాయి. బాణాసంచా కాల్చారు కేక్ కట్ చేశారు స్వీట్లు అభిమానులకు పంచిపెట్టారు చంద్రబాబు పవన్ కళ్యాణ్ రఘు రామకృష్ణరాజు ఫోటోలతో జిందాబాద్ లు కొట్టారు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. సైకిల్ను ఎత్తి పట్టుకొని జై తెలుగుదేశం అంటూ నినాదాలు చేశారు.

# మల్కాచెరువు మరమ్మతు పనులకు శ్రీకారం

▸ వర్షాకాలం ప్రారంభం కానుండడంతో మరమ్మతు పనులు చేపట్టినట్లు ఏ ఈ ప్రశాంత్ వెల్లడి

**జయభేరి, జూన్ 4:**





మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండలం లాల్ గడి మలక్ పేట్ గ్రామంలోని మల్క చెరువును ఇరిగేషన్ ఏఈ ప్రశాంత్, వర్కింగ్ ఇన్స్ స్పెక్టర్ వాసు కలిసి పరిశీలించారు. రాబోవు వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని చెరువు మరమ్మతు పనులకు వారు శ్రీకారం చుట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం అవడంతో చెరువు తూము లీకేజి మరమ్మతు పనులు చేపట్టినట్లు తెలిపారు. అంతేకాక ముందస్తు చర్యల్లో భాగంగా ఎక్కడ కూడా సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నామని వెల్లడించారు.

# ప్రజలు మార్పును కోరుకుంటున్నారు

▸ బిజెపి సీనియర్ నాయకుడు విలాసాగరం సుదర్శన్

▸ మల్కాజ్ గిరి పీఠం బిజెపికి దక్కడం పట్ల శామీర్ పేటలో నేతల సంబరాలు

▸ బాణసంచా పేల్చి స్వీట్లు పంచుకున్న కార్యకర్తలు

**జయభేరి, జూన్ 4:**




మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపుతో మేడ్చల్ జిల్లా శామీర్ పేటలో సంబరాలు అంబరాన్ని అంటాయి. పార్టీ సీనియర్ నాయకుడు విలాసాగరం సుదర్శన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విలసాగరాం సుదర్శన్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని రకాలుగా కుట్రలు పన్నినా చివరికి ఓటర్లు న్యాయానికి పట్టం కట్టారని గుర్తు చేశారు. అటు ప్రధానిగా నరేంద్ర మోడీ మరోసారి గెలుపొందడం దేశ ప్రజల అదృష్టం అన్నారు. మల్కాజ్ గిరి ప్రజలు మార్పును కోరుకుంటున్నారని అందుకే ఈటల రాజేందర్ ను గెలిపించుకున్నారని గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యాదగిరి, ఉప సర్పంచ్ రమేష్, మురళి, నాగరాజు కార్యకర్తలుపాల్గొన్నారు.






# బంపరాఫర్ కొట్టేసిన మంగళూరు సోయగం

మంగళూరు సోయగం పూజా హెగ్డేకు గత కొంతకాలంగా అదృష్టం కలిసి రావడం లేదు. ఆమె నటించిన చిత్రాలు వరుసగా పరాజయం చెందడంతో రేసులో పూర్తిగా వెనకబడిపోయింది. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తాను మంచి రోజుల కోసం ఎదురు చూస్తున్నానని ఆశాభావం వ్యక్తం చేసిందీ భామ. ఆమె కోరుకున్నట్లుగానే తమిళంలో సూర్య సరసన నటించే బంపరాఫర్‌ను దక్కించుకుంది. ప్రస్తుతం సూర్య పీరియాడిక్ చిత్రం 'కంగువ'లో నటిస్తున్నారు. ఇది పూర్తయిన వెంటనే కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వంలో ఓ యాక్షన్ థ్రిల్లర్‌లో నటించనున్నారు. సూర్య నటించబోతున్న 44వ చిత్రమిది. ఈ నెలలోనే సెట్స్‌మీదకు వెళ్లనుంది. తాజాగా ఈ సినిమాలో కథానాయికగా పూజాహెగ్డేను ఖరారు చేశారు. 'బీస్ట్' తర్వాత పూజాహెగ్డే తమిళంలో మరే చిత్రంలో నటించలేదు. సుదీర్ఘ విరామం తర్వాత అక్కడ భారీ అవకాశాన్ని దక్కించుకోవడం విశేషం. ఈ చిత్రం తప్పకుండా పూజాహెగ్డే కెరీర్‌కు బ్రేక్‌నిస్తుందని, ఆమె తిరిగి పూర్వ వైభవాన్ని సాధిస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు.






# వెన్నెల కిషోర్ 'ఓ మంచి గోస్ట్'

రీసెంట్‌గా చారి 111 అంటూ స్పై జానర్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన టాలీవుడ్ స్టార్ కమెడియన్ వెన్నెల కిషోర్ ఇప్పుడు హారర్ థ్రిల్లర్‌తో రాబోతున్నాడు. వెన్నెల కిషోర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం ఓఎమ్‌జీ (OMG) ఓ మంచి గోస్ట్ అనేది ట్యాగ్ లైన్. నందితా శ్వేతా హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రంలో షకలక శంకర్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. శంకర్ మార్తాండ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని డాక్టర్ అబినికా ఇనాబతుని నిర్మిస్తుంది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి మోషన్ పోస్టర్‌తో పాటు టీజర్ విడుదల చేయగా విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి విడుదల తేదీని ప్రకటించారు మేకర్స్. ఈ సినిమాను జూన్ 14, 2024న విడుదల చేయనున్నట్లు తెలిపారు. నవమి గాయక్, నవీన్ నేని, రజత్ రాఘవ్, రఘుబాబు తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# ఆ ఇంటిని గుడిలా మార్చేసింది!

బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ ఆత్మహత్య ఉదంతం యావత్ దేశాన్ని కలచివేసింది. నాలుగేళ్ల క్రితం ముంబయిలోని సొంత అపార్ట్‌మెంట్‌లో ఆయన ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. సుశాంత్ మరణానంతరం ఆయన ఇంటిని కొనుగోలు చేయడానికి ఎవరూ ముందుకు రాలేదు. అయితే బాలీవుడ్ నటి ఆదాశర్మ ఆ ఇంటిని కొనుగోలు చేసే ప్రయత్నాల్లో ఉన్నట్లు వార్తలొచ్చాయి. సుశాంత్‌సింగ్ ఇంటిని కొనుగోలు చేశానని, ప్రస్తుతం తాను అదే ఇంట్లో ఉంటున్నానని తెలిపింది. 'నెల క్రితమే ఆ ఇంటిలోకి మారాను. మొదటి అంతస్తుని మొత్తం గుడిగా మార్చాను. ఈ ఇంట్లో అడుగు పెట్టగానే పాజిటివ్ వైబ్స్ కనిపించాయి. ఇంటిని పూర్తిగా ఆధునీకరించాను. ప్రత్యేకంగా మ్యూజిక్ రూమ్, డ్యాన్స్ స్టూడియోలను ఏర్పాటు చేశాను. టెర్రస్‌ను మొత్తం గార్డెన్‌లా మార్చేశా' అని చెప్పింది.



# నా జీవితంలో గుర్తుండిపోయే పాట

'పదేళ్లుగా కలిసున్న స్నేహితులందరం కలిసి పనిచేసిన సినిమా 'సత్యభామ'. కాజల్ టైటిల్‌రోల్ చేస్తుంది అనగానే సినిమాపై ఆసక్తి పెరిగింది. ఇది ఆమెకు పర్‌ఫెక్ట్ కమ్‌బ్యాక్ మూవీ. ఇందులో యాక్షన్ సీక్వెన్స్ చూస్తున్నప్పుడు బాగా ఎంజాయ్ చేశాను' అని సంగీత దర్శకుడు శ్రీచరణ్ పాకాల అన్నారు. కాజల్ ప్రధానపాత్రలో సుమన్ చిక్కాల దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'సత్యభామ'. బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కళపల్లి నిర్మాతలు. ఈ నెల 7న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ సినిమా సంగీత దర్శకుడు శ్రీచరణ్ పాకాల విలేకరులతో ముచ్చటించారు. 'ఓ పోలీస్ ఆఫీసర్ ఎమోషనల్ జర్నీ ఈ సినిమా. ఇందులోని ట్విస్ట్‌లు, టర్న్‌లు ఊహించని రీతిలో ఉంటాయి. యాక్షన్ ఎపిసోడ్స్ అన్నీ డూప్ లేకుండా చేసింది కాజల్. ఆమెలోని స్పిరిట్ చూసి ప్రేరణ పొంది మ్యూజిక్ అందించాను. థ్రిల్లర్, యాక్షన్ సినిమాలను ఇష్టపడే వాళ్లకు 'సత్యభామ' బాగా నచ్చుతుంది' అన్నారు శ్రీచరణ్ పాకాల. 'ఇందులో మొత్తం అయిదు పాటలు ఉంటాయి. కాజల్ ఇన్వెస్టిగేషన్ నేపథ్యంలో వచ్చే 'వెతుకు వెతుకు..' సాంగ్‌ని కీరవాణి ఆలపించారు. నా లైఫ్‌లో గుర్తుండిపోయే పాట ఇది. అలాగే.. కాజల్, నవీన్‌చంద్రపై తీసిన 'కళ్లారా చూశాలే..' సాంగ్ యూత్‌ని విశేషంగా అలరిస్తుంది' అని ఆయన తెలిపారు.

# తెలిసీ తెలియని వయసులో ప్రేమిస్తే..

అనురూప్ రెడ్డి, దేవా మలిశెట్టి, సారిక, మానస లీడ్ రోల్స్‌లో నటిస్తోన్న చిత్రం 'ప్రేమించొద్దు'. బస్తీ బ్యాక్‌డ్రాప్‌లో సాగే యూత్‌ఫుల్ లవ్‌స్టోరీ నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రాన్ని శిరిన్ శ్రీరామ్ స్వీయ దర్శకత్వంలో శిరిన్ శ్రీరామ్ కేఫ్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు. సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ మూవీని తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో నిర్మించగా.. తెలుగు వెర్షన్‌ని జూన్ 7న విడుదల చేస్తున్నారు. అనంతరం మిగిలిన భాషల్లో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్,పోస్టర్, సాంగ్స్‌తో సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. తెలిసీ తెలియని వయసులో ప్రేమించొద్దు అనే కాన్సెప్ట్‌తో వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ మూవీని తెరకెక్కించినట్టు ట్రైలర్ ద్వారా అర్థమవుతోంది. స్కూల్, కాలేజ్ ఏజ్ లవ్ స్టోరీలు, ప్రేమ అంటూ చదువుల్ని నిర్లక్ష్యం చేయడం, తెలిసీ తెలియని వయసులో ప్రేమిస్తే ఎదురయ్యే పరిణామాలను చూపించారు. కాగా మరోవైపు నీ జతే చేరితే లిరికల్ వీడియో సాంగ్‌ను రేపు ఉదయం 11 గంటలకు లాంచ్ చేయనున్నారు. ఈ మూవీలో యశ్వంత్ పెండ్యాల, సంతోషి తాళ్ల, సోనాలి గర్జె, లహరి జులురి, శ్రద్ధా సాయి, వల్లీ శ్రీగాయత్రి, లక్ష్మీకాంత్ దేవ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి రచన, ఎడిటింగ్, నిర్మాత, దర్శత్వం - శిరిన్ శ్రీరామ్ కాగా.. జునైద్ కుమార్ మ్యూజిక్, కమ్రాన్ బ్యాగ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com